క్లుప్తంగా

ఘనంగా పోషణ్ పక్వాడ్



అన్నప్రాసన చేస్తున్న జెడ్పీటీసీ కుమార్

చందుర్తి/వీర్నపల్లి: మండల కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. ఏ ఏయే చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్థాల్లో ఏ ఏ విటమిన్లు లభిస్తాయో ఐసీడీఎస్ సీడీపీవోలు సీడీపీవో అలేఖ్య, ఎల్లయ్య గర్భిణులకు, చిన్నారుల తల్లుల వివరించారు. అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం నిర్వహించారు. జెడ్పీటీసీలు కుమార్, కళావతి, ఎంపీపీ భూల, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపీడీవో రవీందర్, ఎంపీటీసీలు పులి రేణుక, మ్యాకల గణేశ్, అరుణ్‌కుమార్, అసిస్టెంట్ సీడీపీవో సుచరిత, సూపర్‌వైజర్లు శంకరమ్మ, రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

కోనరావుపేట: మండలంలోని నాగారం గ్రామంలోని వరి పంటలను వ్యవసాయాధికారులు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని గ్రామాల్లో వరి పంటలు మొగిపురుగు బారిన పడుతున్నాయన్న సమాచారంతో ఏడీఏ భాస్కర్, ఏఈవో నరేశ్ నాగారం గ్రామంలో చేలు తిరుగుతూ పంటలను పరిశీలించారు. గ్రామాల్లోని ఏఈవో రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు చేయాలన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి

వేములవాడఅర్బన్: రైతుల అభివృద్ధి కోసమే సహకార సంఘాలున్నాయని పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. వేములవాడ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం చైర్మన్ తిరుపతిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. రానున్న రోజుల్లో ధాన్యంను కొనుగోలు చేస్తామని తెలిపారు. త్వరలోనే పీఏసీఎస్‌లో లాకర్ సదుపాయాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి రుణాలు అవసరమున్న సహకార బ్యాంక్‌లో తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ లక్ష్మీకాంతారావు, డైరెక్టర్లు, రాజయ్య, లచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, మల్లేశం, సీఈవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

‘పది’ పరీక్షకు సన్నద్ధం

- సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభం
- ధీమాతో విద్యార్థులు
- పది జీపీఏ సాధించడమే లక్ష్యం



పరీక్ష ప్రశ్నాపత్రాలను పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి (ఫైల్)

తంగళ్లపల్లి: విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు పదో తరగతి తొలిమెట్టు. పదో తరగతిలో విద్యార్థులు చూపే ప్రతిభ ఆధారంగానే వారు ఎంచుకున్న లక్ష్యంవైపు సులభంగా చేరుకోగలుగుతారు. ఎస్సెస్సీ పరీక్షలు ఈ నెల 3 నుంచి ప్రారంభం కానున్నాయి. దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యార్థులను తీర్చిదిద్ది పరీక్షలకు సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సత్తా చాటుతారని ఉపాధ్యాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు సైతం అత్యుత్తమ జీపీఏలు సాధించి సత్తా చాటుతామని అంటున్నారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

➡ పరీక్షలకు ముందు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.
➡ ముఖ్యంగా పిల్లలను టీవీలకు, స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి.
➡ పిల్లలు పూర్తి సమయం చదువుపైనే కాకుండా కాస్త సమయం విశ్రాంతి తీసుకుంటే మంచిది.
➡ ప్రాణాయామం, యోగా వల్ల మానసికోల్లాసం వారిలో మరింత ఉత్సాహం నింపుతుంది.
➡ ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న పిల్లలకు బయటి తిండ్లు, హోటల్ ఫుడ్ దూరంగా ఉంచాలి. బయటి పదార్థాల వల్ల అసలే వేసవికావడంతో డీహైడ్రేషన్ అయ్యే ప్రమాదముంది.
➡ పిల్లలు పరీక్షలకు సిద్ధమయ్యే రోజుల్లో వారిని తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలి.
➡ 10/10 జీపీఏ సాధించాలి, స్కూల్లో ఫస్ట్ రావాలని ఒత్తిడి చేయొద్దు. ఒత్తిడితో ఆందోళనకు గురయ్యే ప్రమాదముంది. మంచి మార్కులతో పాస్ అవ్వాలంటూ పిల్లలతో పాజిటివ్‌గా మాట్లాడుతూ ఉండాలి.

భయం వీడితే విజయం

ప్రధానంగా ఏడాదంతా చదివింది ఒక ఎత్తైతే పరీక్షల్లో బాగా రాయడం మరింత ప్రధానం. ఈ సమయం అత్యంత కీలకం. విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు. ఉదయం 4 నుంచి 6 గంటల మధ్య పునశ్చరణ చేయాలని ఆ సమయంలో ప్రశాంతంగా ఉండడంతో చదివింది గుర్తుంటుందని నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా నిత్యం అవసరమైనంత సమయం నిద్రకు కేటాయించాలి. ఎక్కువగా మేల్కొని చదివితే అనారోగ్యానికి గురవుతారు. చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్త పాటించాలి. ఎక్కువగా ఎండకు తిరగడం, గంటల తరబడి చదవడం, చికెన్ వంటి మాంసాహారం, రోడ్ల పక్కన చల్లని పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి. నీరు బాగా తాగాలి. గతంలో విద్యార్థులు నేర్చుకున్న, చదివిన పుస్తకాలు, మెటీరియల్, రాసుకున్న నోట్‌బుక్స్‌నే పునశ్చరణ చేయాలి. పరీక్షలంటే భయాన్ని వీడితేనే విజయం సొంతమవుతుందని గమనించాలి. పరీక్షలకు ఏ విధంగా సిద్ధమవుతున్నారో విద్యార్థుల మాటల్లోనే..

ఇంజినీర్‌గా అమెరికా వెళ్తా



అమెరికాలో ఇంజినీర్‌గా స్థిరపడాలన్నది నా కోరిక. దానికి తగినట్టుగా ప్రతిరోజూ ఇష్టపడి చదువుతున్నా. పదో తరగతిలో అత్యుత్తమ జీపీఏ సాధిస్తా అనే నమ్మకం ఉంది.

– బండి అవినాష్

ఒత్తిడిని అధిగమించాలి



విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించే ప్రయత్నం చేయాలి. సానుకూల దృక్పథంతో ఆలోచించాలి. పరీక్షలంటే భయపడొద్దు పరీక్ష హాలుకు ప్రశాంతమైన మనసుతో ప్రవేశించాలి. అనవసరమైన విషయాలను గురించి ఆలోచించొద్దు. ఎటువంటి ప్రశ్నలు ఎదురైనా రాయగలను అనే నమ్మకంతో ఉండాలి. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే పరీక్షల్లో అలవోకగా విజయం సాధించొచ్చు.

– డాక్టర్ కే.పున్నంచందర్, సైకాలజిస్ట్

వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం



మా పాఠశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తారనే నమ్మకం ఉంది. వారికి అన్ని సౌకర్యాలతో విద్యను అందించాం. మోటివేషన్ క్లాసులు నిర్వహించి పరీక్షల పట్ల భయాన్ని తొలగించాం.

– దూస గోవర్ధన్, ప్రధానోపాధ్యాయుడు, తంగళ్లపల్లి

ఐఐటీ సాధిస్తా



భవిష్యత్తులో నా లక్ష్యం ఐఐటీ సాధించడమే దానికి అనుగుణంగానే పదో తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్నా. అనుకున్న లక్ష్యం సాధిస్తా. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎవరికి తీసిపోరని నిరూపిస్తా..

– వేములవాడ శివసాయి

నా లక్ష్యం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్



పదో తరగతి పరీక్షలకు ఇప్పటికే సిద్ధమయ్యా. ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తా. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావలన్నదే నా లక్ష్యం. ఎక్కడ చదివాం అన్నదికాదు ఎలా చదివాం అన్నదే ముఖ్యం.

– దీకొండ మేఘన

పరీక్షలు బాగా రాస్తా..



మంచి మార్కులు సాధిస్తాననే నమ్మకముంది. ఉపాధ్యాయులు మమ్మల్ని చక్కగా తీర్చిదిద్దారు. పరీక్షల తీరుతెన్నులు తెలిపి ధైర్యాన్ని నింపారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధిస్తా.

– ఇటుకల సాయిహర్షిత

చక్కగా బోధించారు



ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా మా పాఠశాల నుంచి అత్యుత్తమ మార్కులు సాధిస్తాం. మా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చక్కగా బోధించారు. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేశారు.

– కొక్కుల లహరి

10 జీపీఏ సాధిస్తా



పదో తరగతి పరీక్షల్లో 10కి 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా చదువుతున్నా. మా తల్లిదండ్రులకు, మా పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తా అనే నమ్మకం ఉంది. పరీక్షలంటే భయం లేదు.

– చల్లా సంపత్

నియామకం

పేపర్ ఏజెంట్స్ అసోసియేషన్ కార్యవర్గం

సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యెల్లె రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మేరుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి రాజు, కోశాధికారిగా బొద్దుల బాలకృష్ణ, గౌరవ సలహాదారుడుగా బైరి దేవదాస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

గంభీరావుపేట: మండలంలోని నర్మాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. వారం రోజుల పాటు విద్యార్థులు గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ వల్ల విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దర్మపురి, ఉపసర్పంచ్ శోభారాణి, ఎంపీటీసీ బాలమణి, వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీవల్లి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మారుపాకలో..

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మారుపాక గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ, ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రామ్ అధికారి తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

వేములవాడరూరల్/తంగళ్లపల్లి: ఈ నెల 8న కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్సీరామ్ విగ్రహావిష్కరణకు భారీగా తరలిరావాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గొర్రె మనోహర్, బీఎస్పీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్‌కుమార్ పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి తాడూర్ చౌరస్తా, వేములవాడ మండలం మర్రిపల్లిలో కాన్సీరామ్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను వారు విడుదల చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. కోలాపురం సురేశ్, పొన్నాల నర్సింహులు, రాజేశం, నరేశ్, రాజు, అంజి, బన్ని, దేవయ్య, మల్లేశం, నర్సయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

ఇల్లంతకుంట: ప్రధాని మోదీపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక బస్టాండ్ ఆవరణలో బీజేపీ నాయకులు శుక్రవారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండల ప్రధానకార్యదర్శి నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ వెంటనే ప్రధానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంపత్, హరీశ్, ఎల్లారెడ్డి, కృష్ణ, రాజు, రమేశ్, వర్ధన్, అఖిల్ పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

వేములవాడ: వేములవాడ పట్టణంలోని 28వ వార్డులో ఇంటింటికి కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రమేశ్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్ నరాల శేఖర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని వైస్ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికాంత్, వైద్యాధికారి రమేశ్, ఉపసర్పంచ్ పద్మ పాల్గొన్నారు.

మహిళా సంఘాల పాత్ర కీలకం

- వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు
- రూ. 4.46 కోట్ల వడ్డీలేని రుణాల అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడ: అభివృద్ధిలో మహిళా సంఘాలు, మహిళల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. స్థానిక మహాలింగేశ్వర గార్డెన్‌లో జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని 4,504 మహిళా గ్రూప్‌లకు రూ.4.46 కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. గతంలోనూ రూ.68 కోట్ల రుణాలు అందజేసినట్లు తెలిపారు. అభయహస్తం, స్త్రీనిధి పథకాలను సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఒప్పిస్తామన్నారు. దళితబంధు పథకంలోనూ మహిళలకు ప్రాధాన్యమిస్తామన్నారు. మహిళా సంఘాల భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఇంటింటికి నల్లానీరు, 4,800 డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రూ.30 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధినిచ్చేందుకు ఆగ్రో ఇండస్ట్రీస్ నిర్మించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో రవికుమార్, చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీలు స్వరూప, వజ్రవ్వ, లావణ్య, చంద్రయ్య, జెడ్పీటీసీలు రవి, వాణి, మీనయ్య, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

సరిహద్దు గ్రామాల మధ్య హద్దులకు సర్వే

- వేములవాడ ఆర్డీవో, చందుర్తి తహసీల్దార్ పర్యవేక్షణ



గ్రామాల సరిహద్దులను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో

చందుర్తి: రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సరిహద్దు గ్రామాల మధ్య హద్దులు ఏర్పాటు చేసేందుకు వేములవాడ ఆర్డీవో పవన్‌కుమార్, చందుర్తి తహసీల్దార్ మజీద్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే చేట్టారు. జిల్లాల సరిహద్దు మండలాలైనా కథలాపూర్ మండలం తుర్తి, చందుర్తి మండలం కొత్తపేట గ్రామాల మధ్య రెవెన్యూ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు హద్దులు నిర్ణయించేందుకు సర్వే చేపట్టారు. కొత్తపేట గ్రామ ప్రజలు తమ గ్రామానికి చెందిన భూమిని తుర్తి గ్రామస్తులు ఆక్రమించుతున్నారని జనహిత కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా సరిహద్దు గ్రామాల మధ్య హద్దులకు సర్వే చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/బోయినపల్లి/వీర్నపల్లి: బోయినపల్లి మండలం విలాసాగర్, వీర్నపల్లి మండలం కంచర్ల,, కోనరావుపేట మండలంలోని కొలనూర్, ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవ నిగుట్ట తండాలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కొట్టెపెల్లి సుధాకర్, అలువాల ఈశ్వర్ తహసీల్దార్లు, ఎస్సైలు, ఎంపీడీవోలు,, డిప్యూటీ తహసీల్దార్లు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అశ్వరూఢుడై..



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి ఉత్సవ విగ్రహాలను అశ్వవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం నిత్యహవనం, వేద సదస్సు, బలిహరణం కార్యక్రమాలను వేద పండితులు శ్రీనివాస్‌చారి, వేణుగోపాల్‌చారి, శివశాస్త్రీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మ లక్ష్మి, ఉపసర్పంచ్ మహేందర్, ఎంపీటీసీ అపెరా సుల్తానా, ఆలయ కమిటీ చైర్మన్లు సూర నర్సయ్య, లింగాల అంజాగౌడ్, మాజీ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, హనుమాన్ మాలధారులు, మహిళలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఎల్లారెడ్డిపేట: ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆపార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటీ ఉమేష్‌రావు అన్నారు. మండలంలోని బండలింగంపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. 2023లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలు ప్రణాళికతో ముదుకుపోవాలన్నారు. సమావేశంలో నాయకులు ఓరుగంటి తిరుపతి, శ్రీనివాస్, రమేశ్, సాయిప్రసాద్, శ్రీకాంత్, బాల్‌చందర్, ఎల్లాగౌడ్, హైమద్, హిమామ్, దేవయ్య, మైబూబ్, రాజమల్లయ్య పాల్గొన్నారు.

సరస్వతీ విగ్రహ మంటపం ధ్వంసం



ధ్వంసమైన మంటపం

ఎల్లారెడ్డిపేట: స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో పూర్వ విద్యార్థులంతా కలిసి ప్రతిష్ఠించిన సరస్వతీ అమ్మవారి విగ్రహ మంటపాలన్ని నిర్మాణ పనుల్లో భాగంగా తొలగించారు. మంటపాన్ని అదే ప్రదేశంలో ఉంచాలని పూర్వ విద్యార్థులతో పాటు సర్పంచ్, పాలకవర్గం కాంట్రాక్టర్‌కు తీర్మానం కాపీ అందించారు. అయినా లెక్క చేయకుండా ధ్వంసం చేయడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంటపాన్ని పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో బీటీఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ బెంద్రం స్వర్ణాంజలి ప్రారంభించారు. కార్యక్రమంలో బెంద్రం తిరుపతిరెడ్డి, ప్రసన్న, రాజు, రజినికాంత్, రంజిత్, శ్రీనివాస్, స్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి మృతికి సంతాపం

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట మోడల్ స్కూల్‌లో గణితశాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రజిత శుక్రవారం ఉదయం కరీంనగర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పాఠశాలలో ప్రిన్సిపల్ మధుకర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

దుర్గమ్మ ఆలయానికి రూ.25 వేలు విరాళం

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి గ్రామంలోని దుర్గమ్మ ఆలయం అభివృద్ధి కొరకు ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి శుక్రవారం రూ.25 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం

బోయినపల్లి: మండలంలోని గుండన్నపల్లి హనుమాన్ ఆలయంలో శుక్రవారం హనుమాన్ దీక్షా స్వాములు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల లక్ష్మి, నాయ

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వీర్నపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, జెడ్పీటీసీ కళావతి, ఎంపీటీసీ అరున్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ ప్రవీణ్, నాయకులు మాట్లాడారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎన్నికల అధికారి

వేములవాడ: వేములవాడ అడ్వకేట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి గుడిసె సదానందం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా పెంటరాజు, ఉపాధ్యక్షులుగా ప్రతాప సంతోష్, ప్రధాన కార్యదర్శిగా నక్క దివాకర్, జాయింట్ సెక్రటరిగా జంగం అంజయ్య, కోశాధికారిగా బొజ్జ నరేశ్, లైబ్రరీ సెక్రెటరీగా గుజ్జ మనోహర్, సోపర్ట్స్' సెక్రటరిగా జి. సత్యనారాయణరెడ్డి, కార్యవర్గసభ్యులుగా నరాల శ్రీనివాస్, దొబ్బల ప్రవీణ్, తోట శేఖర్, జెట్టి శేఖర్, మహిళా ప్రతినిధిగా అన్నపూర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోనరావుపేట: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలకు 12 నెలల వేతన ఫైలుపై సీఎం సంతకం పెట్టడంతో కోనరావుపేటలో సీఆర్టీలకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఆర్టీలకు గతంలో 10.5 నెలల వేతనం మాత్రమే ఇచ్చేవారని, ఈ సారి వేసవి సెలవుతో కూడిన 12 నెలలకు వేతనం మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎస్ అధ్యక్షుడు రాజు నాయక్, తిరుపతి, మదన్‌లాల్, లకావత్ రవి, బానోత్ రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా సొడాలమ్మ కల్యాణం

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌లో సొడాలమ్మ దేవి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కల్యాణ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, నాయకులు హాజరయ్యారు.

వీఆర్‌ఏల చేత వెట్టిచాకిరీ వద్దు

కోనరావుపేట: గ్రామాల్లో పనిచేస్తున్న వీఆర్‌ఏల చేత అధికారులు అన్ని రకాల పనులు చేయిస్తున్నారని వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క పర్శరాములు అన్నారు. తహసీల్దార్ కార్యాలయ మరమ్మతు పనులకు గ్రామాల్లోని వీఆర్‌ఏలను వినియోగించుకోవడం తప్పని, ఎక్కడైనా చేయిస్తే తాము ఆందోళన చేపట్టడానికి సిద్ధమన్నారు.

వైద్య శిబిరాలకు స్పందన

కోనరావుపేట: మండలంలోని ఎగ్లాస్‌పూర్, శివంగాలపల్లి గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. చల్మెడ ఆస్పత్రి చైర్మన్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచులు ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.